తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
బుధవారం
19 నవంబర్ 2025
పేజీలు : 8

## మర్రిపల్లిలో మార్కెట్ కమిటీ నిర్మాణం పూర్తి చేసుకోవాలి

### వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు



**వేములవాడ రూరల్, నవంబర్ 18 (జనంసాక్షి):** ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మర్రిపల్లి లో మార్కెట్ కమిటీ నిర్మాణం పూర్తి కావాలని, తద్వారా స్థానిక రైతాంగానికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు పేర్కొన్నారు.? వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి, విస్తరణ లక్ష్యంగా ఆయన అధ్యక్షతన మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి, అభివృద్ధి దిశగా తీర్మానాలు చేశారు. గ్రామీణ మండలంలోని మర్రిపల్లిలో 12 ఎకరాల విస్తీర్ణంలో మార్కెట్ కమిటీకి స్థలాన్ని కేటాయించిన సంగతి తెలిసిందే. ?నూతన మార్కెట్ నిర్మాణం పూర్తయితే, వేములవాడ ప్రాంత రైతాంగానికి అనేక సేవలు, మెరుగైన సౌకర్యాలు లభించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఇది రైతులకు తమ ఉత్పత్తులను విక్రయించడానికి మరింత అనుకూలమైన వేదికగా మారుతుందని, తద్వారా వారు మెరుగైన ధరలను పొందేందుకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ?అలాగే కోరుట్ల బస్టాండ్ ఏరియాలో మార్కెట్ కమిటీకి చెందిన మూడు షటర్ల కాల పరిమితి ముగుస్తుండటంతో, వాటిని తిరిగి లీజుకి ఇచ్చేందుకు టెండర్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్ణయం ద్వారా కమిటీకి సంబంధించిన ఆస్తుల నిర్వహణ, ఆదాయ వనరులను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ?ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్, డైరెక్టర్లు వస్తారు కృష్ణ ప్రసాద్, ఇతర డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మభ్యపెడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**జనంసాక్షి గంగాధర:**
ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోలు చేయకుండా కోతలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తూ రైతులను మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు,మండలంలోని వెంకంపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని అన్నారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎప్పటికప్పుడు అధికారులను కొనుగోలు కేంద్రాల నిర్వహకులను సమన్వయం చేస్తూ సమస్యలు లేకుండా చూస్తున్నారని తెలిపారు ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,మంత్రి మహేందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పలుమారి సతీష్,కనకట్ల తిరుపతి,ఆనంద్,తదితరులు ఉన్నారు.




### మావోయిస్ట్ నాయకులు హిడ్మా,మిగతా నాయకుల ఎన్ కౌంటర్ పై

## న్యాయ విచారణ జరిపించాలి..

### సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే.రాజన్న..

గత నెల 28వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని ఓ షేల్టర్లో వున్న హిడ్మాను అతని సహచరులను ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారంతో పట్టుకున్న ఆంధ్ర పోలీసులు మారేడుమిల్లి అడవుల్లో కి తీసుకెళ్ళి నిరాధీయుల్ని అతి కిరాతకంగా హత్యచేశార నీ, ఈ బూటకపు ఎన్కౌంటర్ ను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తున్నదనీ కే .రాజన్న, ఐ.కృష్ణ, ఈ.నరేష్, బి.అశోక్ తదితరులు ఖండించారు. దేశంలో ఖనిజ సంపదల కోసం మోడీ అమిత్ షా లు రక్తపుటేరులు పారిస్తున్నారని ఖనిజ సంపదల ను దోసుకోవడానికి అడవుల నుండి ఆదివాసులను వెళ్ళగొట్టుటకు అనేకమందిని బూటకపు కౌంటర్ల పేరుట హత్యలు చేస్తున్నారన్నారనీ అన్నారు.మరింత మందిని నిరాయుధుల్ని హత్యచేసే అవకాశం ఉందనీ వారిని వెంటనే కోర్టులో ప్రవేశపెట్టాలని,ఈ హత్యలను ఆపివేసి సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్ చే న్యాయవిచారణ జరిపించాల్సిందిగా సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తున్నది.ఈ బూటకపు ఎన్కౌంటర్లను, క్రూరమైన హత్యాకాండలను ప్రజలు ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

## నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమము

**చొప్పదండి, నవంబర్ 18( జనంసాక్షి):**
నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమము5 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భముగా జరుపుకునే ఉత్సవాలలో భాగంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎస్.ఐ. నరేష్ రెడ్డిల ఆధ్వర్యములో బాలికల ప్రభుత్వ పాఠశాల నుండి గాంధీ చౌక్ వద్దకు ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్ద మానవహారముగా ఏర్పడి విద్యార్థిని విద్యార్థులు, అధికారులు, పట్టణ ప్రజలు డ్రగ్స్ నివారణ పై ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మెప్మా పిడి స్వరూపరాణి అర్పిలు, ఓబీ, సంఘ సభ్యులతో సమావేశము నిర్వహించి 200 మంది మహిళా సంఘ సభ్యులచే డ్రగ్స్ నివారణ పై మాస్ ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఇంచార్జీ పానిటరీ ఇన్స్ పెక్టర్ ఎన్నం అంజయ్య, జూనియర్ సహాయకులు, వార్డు ఆఫీసర్లు, మెప్మా డియంసి శ్రీవాణి, టియంసి అనిత, ఆర్.పి.లు, ఓ.బి.లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి మండలంలో బాల్య వివాహాలపై అవగాహన



**మేడిపల్లి,నవంబర్ 18 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, గ్రామపంచాయతీ ఆవరణలో మరియు జిల్లా పరిషత్ స్కూల్లో, ఓడ్యాడ్, రాగోజీపేట, వెంకట్రావుపేట, కాచారం, కట్లకుంట, పోరుమళ్ళ, దమ్మన్నపేట, కల్వకోట, వల్లంపెల్లి, మాచాపూర్, కమ్మరిపేట, విలయంతబాద్, కొండాపూర్, రంగాపూర్ గ్రామాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జగిత్యాల నుండి జిల్లా బాలల పరి రక్షణ విభాగన్ నుండి చైల్డ్ లైన్ 1098 అధికారి కేసు వర్కర్ రజిత గంగాధర్, రాజేష్, గౌతమి, శారద, తో పాటు వివిధ గ్రామాలలో వివిధ హోదాల అధికారులు ప్రజలకు, స్కూల్స్ లోని పిల్లలకు బాల్యవివాహంపై అవగాహన కల్పించడం జరిగింది. స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది.బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని,ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని,గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం మరియు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్వేజర్స్ షైనీ మాథ్యు, మరియు భాగ్యలక్ష్మి, బాలారక్షక భవన్ అవుట్ రిచ్ వక్కర్ శ్రీవాణి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాలు సుధా, జిల్లా పరిషత్ హెచ్ ఏం అబ్దుల్ హైమద్ సహాయ ఎన్ జి ఓ నుండి శ్యామల,వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, స్కూల్ ప్రధానోపాధ్యాయిలు,మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, ధనలక్ష్మి, శారద, స్వప్న, నర్మద, గీతారాణి, ఆశవర్కర్స్, ఏఎన్ఏంస్ గ్రామ పెద్దలు, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఎంపీ నిధులతో బోరు మంజూరు



**ముస్తాబాద్ నవంబర్ 18 (జనం సాక్షి)**ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో పోతుగల్ రోడ్ లో గల స్థానిక జంగమయ్య శివాలయం ఆలయం దగ్గర గౌరవ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ నిధులతో మంజూరైన బోర్ మోటర్ వేయించడం జరిగింది ఈ సందర్భంగా జంగమయ్య శివాలయ కమిటీ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్టా వెంకటేశ్వర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, చిట్నీని శ్రీనివాస్ రావు మీసా శంకర్, మాజీ ఎంపీటీసీ కమిటీకారి పద్మ, బుర్ర శ్రీనివాస్, వరి వెంకటేష్ ఆలయ చైర్మన్ కొండ యాదగిరి,వైస్ చైర్మన్ బండి శ్రీనివాస్, అవధూత శేఖర్ , ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాక్స్‌లో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు



**గంభీరావుపేట నవంబర్ 18 (జనం సాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) కార్యాలయంలో మంగళవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు.సంఘం చైర్మన్ కొండూరి రవీందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సహకార అధికారి (డీసీవో) రామకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో అందరూ కలిసి సహకార ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మాట్లాడుతూ“సహకార సంఘంలో సభ్యులే యజమానులు. ప్రస్తుతం 1,518 మంది సభ్యులకు ఈ ఏడాది రూ.14 కోట్ల పంట రుణాలు, విద్యా రుణాలతో పాటు వివిధ రకాల రుణాలు అందించాం. ప్రతి సంవత్సరం రైతులకు వాటా డివిడెండ్ కూడా అందజేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంఘాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయి” అని తెలిపారు.ప్రజలు–రైతుల అవసరాలకు అనుగుణంగా పెట్రోల్ బంక్, రైస్ మిల్, గోదాములు నిర్మించి లాభదాయక వ్యాపారాలు కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. “మనమంతా సమిష్టిగా కలిసి, ఒకరికొకరు తోడ్పడితేనే సంఘం మరింత పటిష్టంగా, అభివృద్ధి చెందుతుంది. ప్రతి సభ్యుడూ సంఘం ఎదుగుదల కోసం కృషి చేయాలి” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీవో రామకృష్ణ, రమాదేవి, వెంకటేశ్వర్లు, కొత్తపేల్లి సింగిల్ విండో చైర్మన్ భూపతి సురేందర్, వైస్ చైర్మన్ రామంజ గౌడ్, డైరెక్టర్లు, సీఈవో రాజిరెడ్డి, డైరెక్టర్లు సంఘ సభ్యులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు

## మెప్మా ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ

**జమ్మికుంట, నవంబర్ 18 (జనం సాక్షి):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నశాముక్త భారత్ అభియాన్ లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ అనే కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం పాత మున్సిపల్ ఆవరణలో మెప్మా ఆర్పీలు,ఓబీలు, సంఘ సభ్యులు పలువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని పాఠశాలలకు, కళాశాలల కు వెళ్లే విద్యార్థులు సక్రమంగా వెళ్తున్నారా,లేదా అని దానిపై పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో పడి యువత బానిసలుగా మారుతున్నారని అలాంటి వారి పట్ల అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు.నేను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటానని,మాదకద్రవ్యాలు అమ్మడం, కొనుగోలు సరఫరా చేసే వారి పట్ల సమాచారం తెలిసిన యెడల అధికారులకు తెలియజేస్తానని,డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, జూనియర్ అకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏ ఈ వికాస్, టిపిబిఓ దీపిక, సీనియర్ అసిస్టెంట్ లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అపూర్వలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# వామన్ రావు హత్యకేసులో మంత్రి శ్రీధర్ బాబుకు తమను ప్రోత్సహించలేదు

**మంథని, (జనంసాక్షి) :** హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్ రావు నాగమణి దంపతుల హత్యకేసులో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తమను ప్రోత్సహిస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సోమవారం రామగుండం కమిషన్ రేట్ ఎదురుగా విలేకరుల సమావేశంలో చేసిన ఆరోపణలు ఏమాత్రం నిజం లేదని వామన్ రావు తండ్రి గట్టు కిషన్ రావు అన్నారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. నేను గత 30 ఏండ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నానని, నాకు న్యాయ వ్యవస్థ పై పూర్తి అవగాహన ఉందని, తన కొడుకు, కోడలును హత్య చేసిన నిందితులను న్యాయపరంగా శిక్షించాలని, వృద్ధ వయసులో తాను తన కుటుంబ సభ్యులతో కలిసి నిందితులకు శిక్ష పడాలని మొదటి నుంచి పోరాడుతున్నానని, న్యాయం వ్యవస్థ పై తమకు నమ్మకం ఉంది కాబట్టే హైకోర్టు, సుప్రీంకోర్టు దాకా వెళ్లి తమ లాయర్లు మేనక గురుస్వామి, భరత్ కుమార్, చంద్రకాంత్ రెడ్డిల సహకారంతో ఈ కేసును సుప్రీం కోర్టు లో వాదించడంతో సుప్రీం కోర్టు సిబిఐ కి అప్పగించిందని, ఈ కేసులో నాకు ఏం తెలవదని శ్రీధర్ బాబు అండదండలతో నేను సుప్రీంకోర్టుకు వెళ్లాలని పుట్ట మధు ఆరోపించడం శ్రీధర్ బాబు పై బురద చల్లడమేనన్నారు. ఈ కేసుతో

మంథనిలో విలేకరుల సమావేశంలో వామన్ రావు తండ్రి గట్టు కిషన్ రావు




పుట్ట మధుకు గాని ఆయన భార్యకు గాని సంబంధం లేదని ఆరోపిస్తున్నారని, పుట్ట మధుకు ఈ హత్యతో సంబంధం లేకుంటే తమ కుటుంబాన్ని ఒక్కసారైనా పుట్ట మధు వచ్చి పరామర్శించారా.. అని వామన్ రావు తమ్ముడు చంద్రశేఖర్ ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థ పై తమ కుటుంబానికి నమ్మకం ఉందని తమకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకుండా, తన కొడుకును, కోడలును పట్టపగలు నడిరోడ్డుపై దారుణంగా హత్య చేసిన నిందితులకు సుప్రీంకోర్టులో శిక్ష పడే వరకు ఇలాగే పోరాడుతామని వారు తెలిపారు.



## జూనియర్ కాలేజీలో నషా ముక్తి భారత్

**గోదావరిఖని, జనంసాక్షి:**ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు గోదావరిఖనిలో మంగళవారం ఉదయం “ నషా ముక్తి భారత్ అభియాన్ “ కార్యక్రమాన్ని రామగుండం మున్సిపాలిటీ వారిచే, ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే “ నేను మాదకద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని.. ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మన శరీరాన్ని మనసును నాశనం చేస్తాయని,చదువు ఉద్యోగం కుటుంబం భవిష్యత్తు అన్ని ప్రమాదంలో పడతాయని,యువత ఒకసారి వ్యసనానికి లోనైతే తిరిగి సాధారణ జీవితం వైపు రావడం చాలా కష్టం కాబట్టి మనమే ముందుగా జాగ్రత్త తీసుకోవాలి అని, మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండటం మాత్రమే కాదు మన చుట్టూ ఉన్న వారిని కూడా దూరంగా ఉంచడం మన బాధ్యత, అని “మత్తు రహిత భారతదేశం ఆరోగ్యవంతమైన భారతదేశం” అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆడిషనల్ కమీషనర్ మారుతీ ప్రసాద్ , డిప్యూటీ కమీషనర్ వెంకటస్వామి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధు ,ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి మున్సిపాలిటీ అధికారులు ,జూనియర్ కళాశాల (బాలురు) అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మసూత్ర శివాలయంలో ప్రత్యేక పూజలు



**గంభీరావుపేట నవంబర్ 18 (జనం సాక్షి):**గంభీరావుపేట మండలంలో ని రామాలయం పక్కన ఉన్నటువంటి బ్రహ్మ సూత్ర శివాలయంలో కార్తీక పౌర్ణమి చివరి సోమవారం సందర్భంగా 100 జంటలతో 365 మట్టి మహాలింగ అర్చన కార్యక్రమం నిర్వహించారు, గుడి ప్రాంగణమంతా శివనామ మరణతో మార్మోగాయి, అనంతరం భజన కార్యక్రమాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో సాయబ్ గారి దేవదాసు గౌడ్, కలకుంట్ల కిషన్ రావు, అక్క పెల్లి బాలయ్య, జిల్లాల పరుశురాములు, తదితరులు మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సోమారం ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**సైదాపూర్ నవంబర్ 18 (జనం సాక్షి)** హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సైదాపూర్ మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాలలో మంగళవారం రోజున పదవ తరగతి చదువుతున్న 92 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి సంపత్ కుమార్ చేతుల మీద విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను చక్కగా చదివి మంచి ఫలితాలు తీసుకు రావాలని, క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని, రోజు బాగా చదివిన విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయి చేరుకుంటాడని, విద్యార్థికి చదివే ముఖ్యమని తెలిపారు. మధురమ్మ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము మా పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం అనేది కృతజ్ఞతతో అభినం దించారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ సెక్టార్ లో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇస్తున్నామని, పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు నిర్వహించి బహుమతులు అందిస్తామని, నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో అధ్యాపక బృంద ము,విద్యార్థులు పాల్గొన్నారు.

## వివోఏలు తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేత

**గంభీరావుపేట నవంబర్ 18 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీ.రావుపేట మండల తాహసిల్దార్ కు గ్రామలలో మహిళా సంఘాలు ద్వారా కొనుగోలు కేంద్రాలు నడిపిస్తున్న వివోఏ లతోపాటు ఇన్చార్జీలు వారిపై జరుగుతున్న భౌతిక దాడులపై వినతిపత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు ఇవ్వడం జరిగింది అట్టి కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నాము మా కొనుగోలు కేంద్రాలల్లో భాగంగా మా నిర్వాహకులపై కొందరు భౌతిక దాడి చేస్తూ మా పైన అసభ్య పదజాలం వాడుతూ మహిళలని చూడకుండా తీవ్రంగా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇటీవల ముచ్చర్ల గ్రామంలోని హీరాలాల్ తండా కొనుగోలు కేంద్రంలో నూతన గ్రామ సంఘం వివోఏ అయినా విస్లావత్ పద్మ పై ఐదుగురు భూక్యా తుకారాం భూక్యా లక్ష్మి మాలోత్ వెన్నెల మూడే గురుసింగ్ మూడే ప్రశాంత్ అనే వారు భౌతికంగా దాడి చేస్తూ అసభ్య పదజాలాన్ని వాడుతూ మహిళ అని కూడా చూడకుండా తీవ్రంగా గాయపరిచారు అడ్డువచ్చిన పద్మ కొడుకుపై కూడా దాడి చేశారనీ వారు తెలుపుతూ తాము సంబంధిత అధికారులకు ఇట్టి విషయం తెలియజేసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు



# యువత మేలుకో మత్తు వదులుకో



గోదావరిఖని , జనంసాక్షి : నషా ముక్త్ భారత్ అభియాన్ (మత్తు రహిత భారతదేశం) లో భాగంగా ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు, ఎన్ సీ సీ క్యాడెట్స్, అధ్యాపక – అధ్యాపకేతర సిబ్బంది లిమాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞలి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ , ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ సాంబశివ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మత్తు రహిత భారతదేశ నిర్మాణానికి ఆరోగ్యవంతమైన యువత కావాలని, అందు కోసం యువత గొప్ప జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. సమాజంలో ఎన్నో ఆకర్షణలు విద్యార్థులను చెడు త్రోవలోకి నడిపిస్తాయని కాబట్టి విద్యార్థి దశలో యువత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత స్నేహపూర్వమైన జీవితాన్ని పెంపొందించుకుని గౌరవ ప్రదంగా జీవించాలంటే మత్తు పదార్థాల సేవనానికి దూరంగా ఉండాలని సూచించారు. తదనంతరం కార్యక్రమంలో భాగంగా ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్ మరియు మొదటి సంవత్సరం బి. ఏ విద్యార్థి దోమల ఓంప్రకాష్ రచించిన నినాదాలను వద్దు వద్దు మత్తు వద్దు ముద్దు ముద్దు ప్రాణాలు ముద్దు లిమాదకద్రవ్యాలు వద్దు ప్రాణాలు ముద్దు లిమాదక ద్రవ్యాలకు దూరం ఆరోగ్యానికి వరం డ్రగ్స్ నిర్మూలిద్దాం ప్రపంచాన్ని కాపాడుదాంలి మద్యం వద్దు కుటుంబ రక్షణ ముద్దు డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఏం నరేష్ అందరితో కలిసి చెప్పించారు. అటుపిమ్మట విద్యార్థులు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది లిమాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞలి అందరూ కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. జీవాలజి లెక్చరర్ మరియు ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా డి. కిరణ్మయి వందన సమర్పణ చేశారు. ఈ కార్య్ర కమంలో లో డా. జి. శారద, పి. సవిత, డా. పి. శంకరయ్య, డా. ఏ సురేష్, కే. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# పత్తి రైతులను వంచిస్తున్న కేంద్ర ప్రభుత్వం



సదా శివనగర్ నవంబర్ 18( జనం సాక్షి)ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట మద్దతు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని మళ్లీ రైతన్నలు మధ్య దళారీలను ఆశ్రయించవలసిన దుస్థితి ఏర్పడిందని సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు జిల్లా బీసీ నాయకుడు ,కళాలి సాయ గౌడ్ ఆరోపించారు. మంగళవారం సదాశివనగర్ మండలం కుప్రియాల్ మర్కల్ గ్రామాల్లో పత్తి చేను పరిశీలించారు.పత్తి పంటకు మద్దతు ధర లభించడానిక సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం ఎకరానికి ఏడు కింటల్లా పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన పెట్టడం రైతులను వంచించడం కాదా అని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా తేమ శాతం ఈ యాప్ ను ఏర్పాటు చేసి తేమ శాతం చూసుకోవాలని సూచించడం ఎంతవరకు సమంజసం అన్నారు. రైతులు ఏడాదికి ఒక్క పంట మాత్రమే పత్తి ని సాగు చేస్తారని ఎగరానికి 12 నుంచి 15 కింటల పత్తి పండిస్తారని వారు పేర్కొన్నారు. ఆ విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. రైతులను మోసం చేసి వ్యవసాయాన్నికార్పొరేటర్అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వారు ఆరోపించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి పండించిన పంటను మొత్తం గిట్టుబాటు ధర కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా యంత్రాంగం ద్వారానే తేమశాతాన్ని పరిశీలించాలని వారు పేర్కొన్నా రు. గతంలో 18 నుంచి 12 శాతం వరకు తీమశాతాన్ని చూసే కేంద్రం నేడు 10 శాతం ఉండాలని నిబంధన విధించడం రైతులకు ఏ విధంగా మేలు చేస్తుందో తెలుపాలన్నారు. నిరక్షరాష్యులైన రైతులు యాప్ ద్వారా తీమశాతాన్ని ఎలా చూస్తారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పాత పద్ధతిలో పత్తి కొనుగోలు చేయాలని లేదా రైతుల ఉసురు తలుగుతుందని వారు పేర్కొన్నారు. కేంద్రం కుట్రపూరితంగా నల్ల చట్టాలను వ్యతిరేకించిన రైతాంగాన్ని వంచించ దానికి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని అనుమానం వ్యక్తం చేశారు.వీరివెంట రైతులు ,చాకలి లింగం తదితరులున్నారు.

## బీసీల హక్కులు బీసీలకే దక్కాలి.. బీసీల రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కు



జమ్మికుంట, నవంబర్ 18 (జనం సాక్షి): హుజరాబాద్ మండలం ఇందిరానగర్ లోనీ దినేష్ కన్వెన్షన్ లో గురువారం జరగనున్న బీసీల హక్కులు బీసీలకే దక్కాలి,బీసీ రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే అనే నినాదంతో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జరిగే బిసి సదస్సుకు మద్దతు గా దూదేకుల నూర్భాష జమ్మికుంట మండల అధ్యక్షుడు మహమ్మద్ బందే అలీ,గుల్జార్ మస్జిద్ ( జామ మస్జిద్ ) అధ్యక్షుడు హుస్సేన్ ల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు.అన్ని వర్గాల బీసీలందరూ ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని దూదేకుల నూర్భాష జమ్మికుంట మండల అధ్యక్షుడు మహమ్మద్ బందే అలీ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా బందే అలీ మాట్లాడుతూ మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై నిర్వహించతలపెట్టిన భారీ సదస్సును యువతి యువకులు , మహిళలు, విద్యార్థులు, బీసీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, బీసీ రిజర్వేషన్ బీసీ – ఏ బి ఈ కోరుకునే వారందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సదస్సుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు టి.చిరంజీవిలు,కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ మనోహర్,మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్.జీవన్ కుమార్, సామాజిక న్యాయ వేదిక నాయకులు రంగు రాజేశం హాజరు కానున్నారని వారు తెలిపారు. బీసీ వర్గాలకు చెందిన అన్ని కులాల్లోని విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, మహిళలు, వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు కలిసి తమ న్యాయమైన హక్కుల గురించి అధికారంలో ఉన్న, ఎప్పటికైనా అధికారంలోకి రాగల అన్ని పార్టీలను 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే విధంగా డిమాండ్ చేయాలన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి స్థానిక సంస్థల చట్టసభలలో తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లకు కోర్టులు అడ్డురాని విధంగా రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనే కాకుండా కేంద్ర సంస్థల్లోనూ ఆ మేరకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బీసీలలో ఏ,బి,సి,డి ఈ వర్గీకరణ విద్య,ఉద్యోగ రంగాల్లోనే కాదు రాజకీయ రంగంలో కూడా ఉండాలన్నారు. అన్ని స్థానాలలో అన్ని వర్గాల మహిళలకు వారి దామాషా ప్రకారం ప్రాతినిధ్యము ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ చారి,స్టార్ మొబైల్స్ అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణానికి మున్సిపల్ అధికారుల నోటీసు జారీ



ఆర్మూర్, నవంబర్ 18 ( జనంసాక్షి): అనుమతి లేకుండా మొదటి అంతస్తులో నిర్మాణానికి గాను, అక్రమంగా రోడ్డును ఆక్రమించి షెడ్డు నిర్మించినందున మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వాడి గంగారెడ్డికి నోటీసులు జా చేశారు. మామిడిపల్లి లోని గోవింద్ పెట్ కు వెళ్లే చౌరస్తా వద్ద ప్రధాన రోడ్డుపై మొదటి అంతస్తులో టీఎస్ బిపాస్ అనుమతి లేకుండా అక్రమంగా మూడు షటర్లు వేసి భారీ షెడ్డును నిర్మించారు. ఈ అక్రమ నిర్మాణ ంపై ఫిర్యాదులు రావడంతో ఆంజనేయులు ఆదేశాల మేరకు వారం రోజుల కిందట టి పి ఓ మల్లికార్జున్ షెడ్డు ను పరిశీలించారు. మున్సిపల్ అనుమతి లేకుండా షెడ్ నిర్మించినందున గంగారెడ్డికి నోటీసు జారీ చేశారు. మున్సిపల్ అనుమతి లేకుండా మొదటి అంతస్తులు షెడ్డు నిర్మించినందున తొలగించాలని నోటీసులో పేర్కొన్నారు. లేనిపక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి: ప్రత్యేక అధికారి



పెద్ద కొడప్గల్ నవంబర్ 18 (జనంసాక్షి): ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని పెద్ద కొడప్గల్ మండల ప్రత్యేక అధికారి కిషన్ సూచించారు. మంగళవారం మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో లబ్ధిదారునికి మంజూరు పత్రాన్ని అందజేసి భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల డబ్బులు వెంట వెంటనే ఖాతాలో జమ అవుతున్నాయని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ ప్రసాద్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివాజీ, నాయకులు హైమద్, తదితరులు ఉన్నారు.

# చెకుముకి ప్రశ్నాపత్రాల ఆవిష్కరణ



సిరిసిల్ల టౌన్ నవంబర్ 18 (జనం సాక్షి)జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందిం చడానికి ప్రతి యేటా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా ఈరోజు సిరిసిల్ల లోని కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు దాసరి రవీందర్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించడానికి నిరంతరం కృషి చేస్తుందని, సమాజంలో నెలకొన్న మూఢ విశ్వాసాలను తొలగించడానికి శాస్త్రీయ వైఖరులు పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి పాకాల శంకర్ గౌడ్ మాట్లాడుతూ 21 నవంబర్ న మండల స్థాయి,28 న జిల్లా స్థాయి చెకుముకి పోటీలు, 12-14 డిసెంబర్ లో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కరీంనగర్ లో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కోల సరిత,ఆకుల శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మండల స్థాయికి ఎంపికైన నిశాంత్, హిమవంత్, రేఖాశ్రీ లను ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్టీసీ డిపో ప్రహారీ గోడను ఢీ కొట్టిన టిప్పర్



మంథని, (జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా మంథని ఆర్టీసీ డిపో ప్రహారీ గోడను టిప్పర్ ఢీకొట్టిన ఘటన చోటు చేసుకుంది. గోదావరిఖని నుండి భూపాలపల్లికి వెళ్ళుతున్న బొగ్గు టిప్పర్ అదుపు తప్పి డిపో ప్రహారీ గోడను ఢీకొట్టడంతో గోడ ధ్వంసం అయింది. దీంతో టిప్పర్ ముందు భాగం నుజ్జు అయ్యింది. ఈ ఘటన తెల్లవారున జరగడంతో ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగానే ఈ ఘటన జరిగినట్లుగా మంథని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్



రుద్రంగి నవంబర్ 18 ( జనం సాక్షి)రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణం జాతర మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2లో ఎఎల్‌పీ, ఓసీపీ-2 ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్



యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 18 (జనంసాక్షి) :సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో ఎఎల్పీ, ఓసీపీ-3, డిపార్టుమెంటు ఉద్యోగులకు మంగళవారం సీఈఆర్ క్లబ్‌లో క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌కు ముఖ్య అతిధిగా ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు హాజరై ప్రారంభించి మాట్లాడారు. క్వార్టర్స్‌ని ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్వార్టర్స్‌కి ఏమైనా రిపేరులున్నచో యాజమాన్యం దృష్టికి తీసుక వచ్చి మరమ్మత్తులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి గుర్తింపు సంఘం బ్రాంచి అసిస్టెంట్ సెక్రెటరీ శ్యాంసన్, ఎజి యం (పర్సనల్) పీ.అరవింద్ రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్‌లు జ్యోతి, సమతా తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి నేత్రాలు సజీవం



యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 18 (జనంసాక్షి) : మృతి చెందిన యువకుడి నేత్రాలు మరో ఇద్దరి అంధులకు చూపును కలిగించే ప్రసాదం కల్పించడంతో అతని నేత్రాలు సజీవంగా ఉంటాయని ఫౌండేషన్ ఎం.సురేష్ తెలిపారు. పట్టణములోని సంతోషినగర్, 8వ కాలనికి చెందిన యువకుడు రామగిరి అభిలాష్ (31) యాక్సిడెంట్‌లో గాయపడి మంగళవారం మృతి చెందాడు. నేత్రాలు దానం చేయడానికి అతని తల్లిదండ్రులు ముందుకు రావడంతో ఐ-టెక్నీ షియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపిం చడం జరిగిందన్నారు. ఆనంతరం వారి కుటుంబ సభ్యులకు నేత్రదాన సర్టిఫికెట్‌ను అందజే శారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి తండ్రి వసంత, ఆంజనే యులు, త మ్ముడు అగ్ని, సోదరి బావ అంజలి, దేవలకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు కుమార్, ప్రధాన కార్యదర్శి సి హెచ్ .లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ యం. భీష్మాచారి, ఫౌండేషన్ ప్రతినిధులు కె.ఎస్ .వాసు, రామకృష్ణా రెడ్డి, రమేష్, ఎల్ .చంద్రమౌళి, , అనంతరాములు, చంద్ర ప్రకాష్ అభినందనలు తెలిపారు.

## కూరగాయల పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు

కథలాపూర్, నవంబర్ 18 (జనం సాక్షి)కథలాపూర్ మండలం లోని తేదీ 18/11/2025 మంగళ వారం రోజున క్షేత్ర పర్యటనలో భాగంగా తక్కలపల్లి గ్రామంలో శనగ, మిరప, మొక్కజొన్న,కూరగాయ పంటలు కాకర, బీర, దోస పంటలను మండల వ్యవసాయ అధికారి శ్రీమతి కే.యోగితా పరిశీలించటం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు మొక్కజొన్న,శనగ,వేరు శనగ, పప్పుదినుసు పంటలతో పాటు,కూరగాయ పంటలను సాగు చేయటం వల్ల రైతులు అధిక లాభాలు పొందుతున్నారని వివరించారు. ఒకే పంట సాగు చేయకుండా పంటమార్పిడి చేయాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఏక పంట సాగుచేయటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బ తినడం తో పాటు గా చీడపీడల సమస్యలు పెరుగుతాయి అని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో కే. మౌనిక,రైతులు బల్గం తిరుపతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహుని కళ్యాణ మహోత్సవ వేడుకలు

### ఆలయ చైర్మన్ ప్రవాస భారతీయుడు కర్ర హరిన్ రెడ్డి



వీణవంక నవంబర్ 18 (జనం సాక్షి) వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలోని అతి పురాతన వైష్ణవ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన,శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఆలయ చైర్మన్ ప్రవాస భారతీయుడు కర్ర హరీన్ రెడ్డి కుటుంబ సమేతంగ స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు.ఉత్సవాలలో భాగంగా మంగళవారం సుదర్శన యాగం, సామూహిక హెూమాలు కన్నుల పండుగ 100 జంటలు హెూమాధి కార్యక్రమంలో పాల్గొని,శ్రీ లక్ష్మీనరసింహుని ఆశీర్వాదం పొందారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహ కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణమా, పంచభూతాలు దద్దరిల్లెల,ఆలయ కమిటీ పెద్దల సమక్షంల,భక్తుల భజన కీర్తన నడుమ పండుగ వాతావరణం లో కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో మహా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో కోర్కల్ పరిసర గ్రామాలైన దేశాయిపల్లి,శ్రీరాముల పేట,రెడ్డిపల్లి,కొత్తపల్లి,మల్లారెడ్డిపల్లి, గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయలు కొట్టి,స్వామివారిని దర్శించుకుని, కుటుంబ సమేతంగా తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ మహోత్సవాలలో ఆలయ చైర్మన్ ప్రవాస భారతీయుడు కర్ర హరిన్ రెడ్డి,వైస్ చైర్మన్ సంఘ సమ్మయ్య,కర్ర శ్రీధర్ రెడ్డి,కర్ర దేవేందర్ రెడ్డి,ఆలయ కమిటీ పెద్దలు,అమ్మ ఫౌండేషన్ కళా బృందం,గ్రామ పెద్దలు, యువకులు,భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెస్ కార్మిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు, నాయకులు కోడం రమణ



సిరిసిల్ల టౌన్ నవంబర్ 18 (జనం సాక్షి) సెస్ అసిస్టెంట్ హెల్పర్లకు హెల్పర్లుగా ప్రమోషన్ కల్పించాలని, సెస్ పరిధిలో పనిచేస్తున్న కార్మిక ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ ఈనెల 19 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు సిఐటియు నాయకులు కోడం రమణ తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామిలు తెలిపారు. ఈరోజు సెస్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టారు. అనంతరం సెస్ కార్మిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెకు వెళున్నట్లు సెస్ ఎండి కి, సెస్ చైర్మన్ కు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. 24వ తేదీన సెస్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సెస్ కార్మిక ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగుమంటి వివిధ మండలాల సెస్ అసిస్టెంట్ హెల్పర్లు పాల్గొన్నారు.

### రాజ్యాంగ హక్కుల సాధనకు హలో మాల ఛలో ఢిల్లీ

ఉమ్మడి మేడిపల్లి,నవంబర్ 18 (జనంసాక్షి):రాజ్యాంగ హక్కుల సాధన సభ పార్లమెంట్ స్ట్రీట్ జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమనికి ఢిల్లీలో నవంబర్ 26 న మాలలు కదలి రావాలని "హలో మాల ఛలో ఢిల్లీ" కరపత్రం ఆవిష్కరణ సందర్భంగా,రాజ్యాంగ హక్కుల సాధన సభకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ పిల్లి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు మేడిపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజునఅంబేద్కర్ విగ్రహం వద్ద విజయవంతంగా కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షులు పొనగంటి రాజయ్య,సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, అధ్యక్షులు మెట్టు ప్రకాష్, మ్యాకల రాజు, నరేష్, దుంపల అశోక్, పెండాలా నరేష్ తదితరులు పాలొగొన్నారు.



## కుప్రియాల్ వద్ద యాక్సిడెంట్ తక్షణమే స్పందించిన పోలీసు సిబ్బంది



సదా శివనగర్ నవంబర్ 18 (జనం సాక్షి) సదాశివనగర్ మండ లం కుప్రియాల్ గ్రామ శివారులో మంగళవారం 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. మండలంలోని బొంపల్లి గ్రామానికి చెందిన కమ్మరి నవీన్, కమ్మరి సౌందర్య ద్విచక్ర వాహనంపై వస్తుండగా ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టడంతో వారికి గాయాల య్యాయి .విషయం తెలుసుకున్న వెంటనే సదాశివనగర్ పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని, తమ సొంత పెట్రోలింగ్ కారులో ప్రథమ చికిత్స కోసం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరి పరిస్థితి స్థిరంగా ఉంది. సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్ మరియు సిబ్బంది శీఘ్రస్పందనతో ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించ కలిగామని వైద్య సిబ్బంది తెలిపారు

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిపిఎం రవీందర్



ముస్తాబాద్ నవంబర్ 18( జనం సాక్షి)ముస్తాబాద్ మండలం పోతుగల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిపిఎం రవీందర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అప్పటినుండి ఇప్పటివరకు బ్రహ్మాండంగా నడుస్తున్నాయి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాకులు బాగా పనిచేస్తున్నారు. ఇప్పటివరకు 17 వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 116650, క్వింటాలు 1890 రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగింది. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, కొనుగోలు కేంద్రం నిర్వాకులు, సీసీలు, సిఏలు మహిళా గ్రూప్ అధ్యక్షులు మహిళలు, రైతులు పాల్గొన్నారు

## యాత్రికుల కుటుంబాలు కాక వికలం అయ్యాయి వారి బంధువులకు కన్నీళ్లే మిగిలాయి



**ముస్తాబాద్ నవంబర్ 18 (జనం సాక్షి)**విధి విచిత్రం చూడు విగిత జీవులను చేసింది.దేవుడున్నాడనే మాటను అబద్దం అనుకునేలా చేసింది కుటుంబాలకు కుటుంబాలానే తుడిచేసింది. దేవుడు ఒక్కడే.కానీ రూపాలువేరు.కాదుమీదేవుడికంటే మాదేవుడేగొప్ప .అనేమాటనువె నక్కితీసుకో వాల్సిందేనేమో. ఇక యాత్రికుల కుటుంబాలు కకావికలం అయ్యాయి వారి బందువులకు కన్నీళ్లే మిగిలాయి.దేవుడు కఠినమైన వాడు కాకపోతే.నసీరుద్దీన్ కు చెందిన మూడు తరాల ఒకే కుటుంబం 18 మందిని ఒకే సారి పొట్టన పెట్టుకోవడమేంటి దేవుడంటే నమ్మకం పోయేలా.ఉమ్రా యాత్ర విషాదాంతంకుటుంబాలను పోగొట్టుకొన్న వారి రోధన వర్ణనాతీతం. మహ్మద్ మంజార్ కుటుంబం నలుగురు ఇర్ఫాన్ కుటుంబం ఐదుగురు ఖాదిర్ ప్యామీలి ముగ్గురు మహ్మద్ ఆలీ కుటుంబం నుండి నలుగురు.ఇలాతల్లి కండ్ల ముందే కన్నబిడ్డల మరణం కన్నబిడ్డల ముందే తల్లి తండ్రుల మరణం.బందువుల ముందే తమ బాందవుల మరణం.ఒకే మొహాల్ల నుండి ఒకే శహార్ నుండి.ప్యామీలీ ఫ్రెండ్స్ పక్కన పక్కన ఇండ్లు.ఇప్పుడు ఆ ఏరియా మొత్తం స్మశానం అయింది. చూసారా.మనం నిత్యం మతాల మధ్య దేవుండ్ల మధ్య వ్యత్యాసం ఉందని కొట్లాడుకోవడంలో అర్థం ఉందా.ఒరే ఉగ్రవాద కుక్కల్లారా .ఎందుకురా అమాయకులు ప్రాణాలు తీస్తారూ.ఈ దుర్ఘటన ను చూసైనా సిగ్గుతో తలదించుకొండి. జిహాద్ ను బిహద్ ను పక్కన పడేయండి దేవుడి ముందు అందరూ సమానమే అని అర్థం చేసుకోండిరా ఎధవల్లారామతాలకన్నా మానవత్వమే మిన్న అని అర్థం చేసుకోండి. ప్రకృతి ప్రకోపానికి అనుకోని దుర్గటనలకు అది.ముస్లీం అయినా హిందువు అయినా తప్పదు బందాలు బాందవ్యాలను విడచిపోక తప్పదు. ఎన్నో ఘటనలు ఎన్నెన్నో సంఘటనలు ఎన్నో యాత్రలు ఎన్నెన్నో దుర్గటనలు కొన్ని సుఖాంతం కొన్ని కన్నీళ్ల పర్వం.ఇందుకు ఏ మతము మినహాయింపు కానేకాదు.అల్లా అయినా రాముడైనా క్రీస్తు అయినా.మనం ఆరాదించడం ఆచారం కానీ మనల్ని మనమే దూషించుకోవడం విచారం.మనం మనషులంమానవత్వం గల మనుషులం ఒకరిపట్ల ఒకరికి గౌరవం ఉండాలి ఆపదలు సంభవించినప్పుడు అక్కున చేర్చుకోవాలి. ఉమ్రా యాత్ర అమర్ నాథ్ యాత్ర జరూషలేమ్ యాత్ర.ఒకరి విశ్వాసాన్ని ఒకరు గౌరవించాలి ఒకరు దుఃఖాన్ని మరొకరు పంచుకోవాలి మానవత్వం పరిమలిస్తుంది. ఒకే సారి 43 మంది హైదారాబాద్ముస్లీంబాందవులమరణంఅత్యంత దయనీయం .వారికి ఆత్మకు నీవే శాంతి కలిగించు. యా అల్లా.17/11/2025 సౌదీ అరేబియా లోని మక్కా. మధీనా లో బస్ యాక్సిడెంట్ లో మరణించిన నా ముస్లీం బాందవుల కు గత వారంలో డిల్లీ లో జరిగిన బాంబ్ బ్లాస్ట్ కారణంగా అకాల ం చెందిన ప్రతి ఒకరికీ. నా హృదయపూర్వక శ్రద్దాంజలి ఘటిస్తూ వారికి సంతాపం తెలుపుతున్నాను.

## ఎంబిబిఎస్ విద్యార్థినికి 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత



**సుల్తానాబాద్,నవంబర్ 18(జనంసాక్షి) :** మండలంలోని నీరుకుల్ల గ్రామానికి చెందిన క్య దాసి హర్షిత సిద్ధిపేటలోని సురభి మెడికల్ కాలేజీలో తృతీయ సంవత్సరం చదువుతుండడంతో, నిరుపేద కుటుంబానికి చెందిన హర్షితను ఏకలవ్య ఫౌండేషన్ దత్తత తీసుకొని పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మానుపాటి రాజయ్య, సహాయ కార్యదర్శి బిజిలి శ్రీనివాస్, లక్సెట్టిపేట్ శ్రీనివాస్, విద్యార్థిని తండ్రి రాజు సంస్థ గౌరవ అధ్యక్షురాలు వంగల సుబ్బులు, క్యాదాసి హర్షిత దత్తత తీసుకున్న సభ్యులలో 16వ సభ్యురాలని తెలిపారు.

## డ్రగ్స్ నియంత్రణపై పోలీస్ కార్యాలయంలో ప్రతిజ్ఞ



సుల్తానాబాద్,నవంబర్ 18(జనంసాక్షి) : నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నియంత్రణపై మంగళ వారం పోలీస్ కార్యాలయంలో సిఐ సుబ్బారెడ్డి పోలీస్ సిబ్బంది మత్తు పదార్థాలను విడనాడాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మారక ద్రవ్యాల వినియోగంపై అమ్మకాలు కొనుగోలు అక్రమ రవాణాపై టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు గాని పోలీసులకు గాని సమాచారం ఇస్తే వెంటనే కఠినంగా శిక్షిస్తామని సిఐసుబ్బారెడ్డి హెచ్చరించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఎంతోమంది యువత విద్యార్థులు తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తద్వారా తల్లిదండ్రులు కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా యువత విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సన్మార్గంలో నడిచి ఉన్నత లక్ష్యాలను నెరవేర్చుకోవాలని సిఐ సుబ్బారెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్ రెడ్డి, ఏఎస్ఐ హనుమంతరావు, పోలీస్ కానిస్టేబుల్స్, సిబ్బంది రేణుక, గీత, తదితరులుపాల్గొన్నారు.

# మత్తు రహిత సమాజాన్ని నిర్మాణం చేద్దాం




**సుల్తానాబాద్,నవంబర్ 18(జనంసాక్షి)** : మత్తు రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, యువత మత్తును వీడి సన్మార్గంలోకి రావాలని, మత్తు పదార్థాలతో యువత, విద్యార్థుల తమ విలువైన జీవితాలు నాశనం అవుతున్నాయని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. మంగళవారం నషా ముక్త్ భారత్ మత్తు రహిత భారత దేశమే మన లక్ష్యం కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి పురవీధుల గుండా విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్లాకార్డులతో చైతన్యం చేశారు.స్థానిక బిరుదు రాజమల్లు విగ్రహం వద్ద మత్తు పదార్థాలను విడనాడాలని ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ భారత దేశంలో మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా తగ్గించడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేస్తున్నారని, అందులో భాగంగా ముఖ్యంగా యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తుపదార్థాలకు అలవాటు పడితే జీవితాంతం దాని నుండి తేలుకోలేక ఎంతోమంది తీవ్రమైన దుర్భరపరిస్థితులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు మానవ సమాజానికే పెద్ద అవరోధంగా మారాయఅన్నారు. డ్రగ్స్ అమ్మకం కొనుగోలు వినియోగం, అక్రమ రవాణా వంటి వాటిపై టోల్ ఫ్రీ 14446 సమాచారం అందించాలని వారు కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్తు పదార్థాల నియంత్రణ కోసం పలు నియంత్రణ కార్యక్రమాల ద్వారా ప్రజల్ని యువతను విద్యార్థులను చైతన్యం చేస్తున్నారని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై కళా బృందాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న భారత దేశం తెలంగాణ రాష్ట్రాలు మత్తు పదార్థాల నియంత్రణ సమాజాన్ని నిర్మూలన చేసేందుకు చేసే ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యమై మత్తు రహిత సమాజమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ఎంఈఓ రాజయ్య మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, మెప్మా సీవో స్వరూప,మున్సిపల్ సిబ్బంది రమేష్, రాజ్ తో పాటు మెప్మా సిబ్బంది, సరస్వతి, బైరగోనిస్వాతి,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యార్థులకు ఫైర్ స్టేషన్ పై అవగాహన



**గోదావరిఖని, జనం సాక్షి:**స్థానిక అడ్డగుంట పల్లి లోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులకు పర్యవేక్షణ లో భాగంగామంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గోదావరిఖని లోని ఫైర్ స్టేషన్‌లి,ను తిలకించి ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదాలను ఎలా అరికట్టాలనేది విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియజేయడం జరిగింది. ఫైర్ స్టేషన్ లోని వివిధ విభాగాలను ప్రత్యక్షంగా చూపించారు.. ఈ అవగాహన సదస్సులి లో పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులుగా ఉండాలి అని తెలియజేయడం జరిగినది. ఈ కార్య్ర కమంలో లిఫైర్ స్టేషన్‌లి ఆఫీసర్స్ వాళ్ళ సహకారంతో విద్యార్థులు స్వయంగా పాల్గొనడం ద్వారా పూర్తి అంశాలు స్వయంగా అవగాహన పొందారు. ప్రమాదాలను ఎలా అరికట్టా తదితర అంశాలను విద్యార్థి విద్యార్థినులు ఆసక్తి కరంగాంగా వినడం జరిగింది.ఈ అవగాహన సదస్సులో పాఠశాల టీచర్లు పాల్గొ న్నారు. విద్యార్థులకు మంచిభవిష్యత్తు అభివృద్ధికి అందించాలనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.

### బీసీ జేఏసీ కన్వీనర్‌గా బొంకూరి ఐలయ్య యాదవ్ నియామకం



**సుల్తానాబాద్,నవంబర్ 18(జనంసాక్షి) :** మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన బొంకూరి ఐలయ్య యాదవ్,బీసీ జేఏసీ సుల్తానాబాద్ మండల కన్వీనర్‌గా నియా మకం అయ్యారు.ఈ సందర్భంగా బొంకూరి ఐలయ్య మాట్లాడుతూమండలంలోని బీసీల సమస్యలను గుర్తించి, పరిష్కార దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటా మన్నారు. అర్హులైన ప్రతి బీసీ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేటట్లు జేఏసీ వేదికగా పర్యవేక్షిస్తానని పేర్కొన్నారు. గ్రామాల వారీగా బీసీ కుటుంబాల సమస్యలను సేకరించి, సంబంధిత విభాగాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.బీసీ యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విద్యా రంగంలో మార్గదర్శకత, సామాజిక న్యాయం సాధన ఇవే నా ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు.తన నియామకానికి సహరించిన చైర్మన్ దాసరి ఉషకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల బీసీ జేఏసీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తానని, సంఘఐక్యతతో ముందుకెళ్తానన్నారు.

## హలో మాల ఛలో ఢిల్లీ

### రాజ్యాంగ హక్కుల సాధన సభ

**కథలాపూర్, నవంబర్ 18 జనం సాక్షి** కథలాపూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజున అంబేద్కర్ విగ్రహం వద్ద హలో మాల చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.పార్లమెంట్ స్ట్రీట్ జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం ఢిల్లీలో నవంబర్ 26 నహలో మాల ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ రాజ్యాంగ హక్కుల సాధన సభకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ పిల్లి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షులు పొనగంటి రాజయ్య,సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్,జగిత్యాల జిల్లా ఇంచార్జి చేనల్ల సుమన్ రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, బత్తుల నరేష్, తదితరులు పాలొగొన్నారు

## పెరక సంఘం జిల్లా కన్వీనర్ గా సుభాష్



**రామగుండం, జనంసాక్షి:**పెద్దపల్లి జిల్లా పెరక సంఘం జిల్లా కన్వీనర్ గా. అంతర్గాం మండలంలోని ఈసంపేట గ్రామానికి చెందిన బోడగుంట సుభాష్ నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన బీసీ సంఘాల జేఏసి సమావేశం అనంతరం జిల్లా జే ఏ సి చైర్మెన్ దాసరి ఉష నియామక పత్రం అందజేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో. బీసీ వర్గాలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు ప్రతి ఒక్క బీ సి నాయకులు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ నియామకాని కృషి చేసిన ప్రతి ఒక్కరికి సుభాష్ కృతజ్ఞతలు తెలిపీ. సంఘ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## రెండు లక్షల రూపాయల గల సైన్స్ పరికలు అందజేసిన మాజీ ఎంపీటీసీ మల్యాల రమేష్



కథలాపూర్ నవంబర్ 18 (జనం సాక్షి)కథలా పూర్ మండల దుంపేట, పోసాని పేట ఎంపీటీసీ మల్యాల రమేష్ మన దుంపేట పాఠశాలకు ఎంపీటీసీ నిధుల నుండి అన్ టైయిడ్ ( యు ఎన్ టైడ్ ) క్రింద మంజూరు అయినా 2000 00-00 రెండు లక్షల రూపాయల విలువగల స్కూల్ ల్యాబ్ ఇంస్ట్రుమెంట్స్ పరికరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లే పరమేశ్వర్,సతీష్ కి అందజేసిన ఎంపీటీసీ మల్యాల రమేష్ ఈ సందర్భంగా ఎంపీటీసీ మల్యాల రమేష్ మాట్లాడుతు ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల విద్యార్థులకు నూతన విద్యా విధానంలో విద్య తో పాటుగా ప్రయోగం, శాస్త్ర విజ్ఞానం అవసరమని వాటి కోసమే పాఠశాలకు అవసరమైన శాస్త్ర సాంకేతిక సైన్స్ పరికరాలను పాఠశాలలకు అందజేయడం కోసం గతంలో ఇచ్చిన మాట ప్రకారం పిల్లల భవిష్యత్తు కోసం మరింత ఉన్నతిగా ప్రైవేటు పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉండాలని ఇస్తున్నట్టు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లే పరమేశ్వర్,అంగవాడి టీచర్ ఉపాధ్యాయులు మరియు ఊడుగుల ఓంకార్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి నవంబర్ 18 (జనం సాక్షి)**పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభు త్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో అర్హులైన 17 మంది లబ్ధిదారులకు 05 లక్షల 28 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఇప్పటికే 30 పడకల ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతుందని తెలిపారు.మండల కేంద్రానికి ఏటీసీ సెంటర్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి,నాయకులు తర్రె మనోహర్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,గండినారాయణ,బైరి గంగ మల్లయ్య,పిడుగు లచ్చిరెడ్డి,అభిలాష్,రాజ రెడ్డి,దయ్యాల శ్రీనివాస్ తో పటు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నలంద విద్యార్థుల క్షేత్ర పర్యటన

### మార్కెట్ యార్డులో ధాన్యం క్రయ విక్రయాలపైఅవగాహన

### పాల్గొన్న పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్

**ఆర్మూర్, నవంబర్ 18 ( జనంసాక్షి):** పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థిని,విద్యార్థులు మంగళవారం క్షేత్ర పర్యటన చేశారు.ఆర్మూర్ పట్టణం లోని మార్కెట్ యార్డును సందర్శించి,క్రయ విక్రయాలు, విధులపై క్షుణ్ణంగా తెలుసుకున్నారు.పాఠశాల ఇంచార్జ్ సుమన్,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పవిత్ర, కవిత, శాలినిలు విద్యార్థులకు రైతులు తమ పండించినటువంటి ధాన్యాన్ని ఏ విధంగా విక్రయిస్తారో తెలియజెప్పారు.అమ్మకాలు లావాదేవీలు ఎలా జరుగుతాయో ధరల పట్టిక మరియు మార్కెట్ కమిటీ యొక్క ఉపయోగాలను విద్యార్థులకు సవివరంగా తెలిపారు. ఇందులో భాగంగా మార్కెట్ కమిటీ సెక్రటరీ పరమేశ్వర రావు మాట్లాడుతూ,విద్యార్థులకు మార్కెట్ కమిటీ యొక్క ఉపయోగాలను వివరించారు. తదనంతరం నలంద పాఠశాల ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ సెక్రటరీనీ శాలువాతో సన్మానించారు. విద్యార్థుల సందర్శనకు సహకరించిన సెక్రటరీనీ పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సెంటర్ ఇన్ చార్జీలు రైతులతో బాధ్యతతో మెలగాలి

### అధికారులు ఇచ్చిన ఆదేశాలను విధిగా పాటించాలి

### మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సెంటర్ ఇన్ చార్జీలు రైతులతో బాధ్యతతో మెలుగుతూ వరి ధాన్యం పక్రియను సజావుగా సాగించాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సెంటర్ ఇన్ చార్జీలు, ట్యాబ్ అపరేటర్లకు సూచించారు. మంగళవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సూపర్ వైజర్లు, సెంటర్ ఇన్ చార్జీలు, ట్యాబ్ అపరేటర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో సింగిల్ విండోచైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు, హమలీలతో సామరస్యంగా ఉండాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో రైతులకు తాగు నీరు, నీడ సౌకర్యం, ఇతర సదుపాయాలను కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో సెంటర్ ఇంచార్జీలు ఎవరి ఒత్తిళ్లకు గురికాకుండా వరి ధాన్యం కా%శీ%టాలు చేపట్టాలని అన్నారు. సహకార సంఘం వ్యాపారపరంగా ముందుకు వెళ్తుంది కాబట్టి సంఘానికి ఎలాంటి నష్టం రాకుండా చూసుకోవాలని అన్నారు.సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.అనిల్ కుమార్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో రైతులు వరి ధాన్యం పోసినప్పటి నుంచి నిర్ణీత తేమ శాతం వచ్చి తగు నాణ్యత ప్రమాణాలు ఉన్నవరి ధాన్యాన్ని కా%శీ%టా జరిపి రైసు మిల్లులకు ధాన్యం సరఫరా అయ్యే వరకు సెంటర్ ఇంచార్జీలు విధిగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రం లో ధాన్యం పోసిన వెంటనే వారి నుంచి ఆదార్, పట్టా దార్ పాస్ పుస్తకం, మొబైల్ నెంబర్, బ్యాంకు పాస్ పుస్తకం జీరాక్స్ ప్రతులు విధిగా తీసుకొని ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉంటుందని, సెంటర్ ఇంచార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లు తమ విధి నిర్వహణలో ఏ మాత్రం అలసత్వం వహించరాదని, కొనుగోలు కేంద్రం లో గోనె సంచులు షార్టేజీ రాకుండా చూసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమం లో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ప్యాడి సూపర్ వైజర్లు, సెంటర్ ఇంచార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లు, సంఘ సిబ్బంది, పాల్గొన్నారు.

## టిఎస్‌యూటిఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 18, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల టిఎస్‌యూటిఎఫ్ అధ్యక్షులుగా తుమ్మనపెల్లి నరేష్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధానకార్యదర్శిగా కోటగిరి లక్ష్మణ్‌ను ఎన్నుకొని వెంకటాపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో మండల మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శులు ఆడెపు శివకుమార్, కొత్యాల్ ప్రవీణ్ హాజరయ్యారు. కొత్వాల్ ప్రవీణ్ మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయు లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న డిఏ లను విడుదల చేయాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికకు జిల్లా కార్యదర్శి ఆడెపు శివకుమార్ ఎన్నికల పరిశీల కులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షుడు పసుల సత్తయ్య, ఉపాధ్యక్షురాలు సుతారి పద్మ, కోశాధికారి బొల్లి నవీన్, కార్యదర్శులుగా చింతల ఆడిట్ కమిటీ సభ్యులుగా అలువాల నవ్వులు పాల్గొన్నారు.

## అధిక డిపాజిట్లు అయ్యేలా కృషి చేయాలి

### వాయిదా దాటిన స్వల్ప ,దీర్ఘకాలిక అప్పులు వసూళ్లు చేయాలి

### జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ జి .ఎం శ్రీధర్



**వేములవాడ (జనంసాక్షి):**వాయిదా దాటిన స్వల్ప ,దీర్ఘకాలిక అప్పులు వసూళ్ళ చేస్తూ అధిక డిపాజిట్లు అయ్యేలా కృషి చేయాలనీ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ జి ఎం శ్రీధర్ అన్నారు. వేములవాడలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా సహకార కేంద్రబాంక్, వేములవాడ బ్రాంచి పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని వాయిదా మీరిన స్వల్పకాలిక ,దీర్ఘకాలిక అప్పుల వసూళ్ళ చేయాలని ఆదేశించారు. అలాగే ఆర్.బి.ఐ కి ట్రాన్సఫర్ చేయబడిన డి ఈ ఏ ఎఫ్ అమౌంట్ తిరిగి అకౌంట్ కు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే బ్యాంక్ ఇస్తున్నటువంటి అధిక వడ్డీని డిపాజిట్ దారులకు తెలియజేసి అధిక డిపాజిట్ లు అయ్యేలా కృషిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ జి ఎం శ్రీధర్ , డి.జి.ఎం రోహిణి, ఏ జి ఎం లు నరసింహారెడ్డి ,నాగరాజు , వేములవాడ,రుద్రంగి, చందుర్తి, బోయినపల్లి, కొదురుపాక, వేములవాడ 2 బ్రాంచి మేనేజర్లు, బ్రాంచి అనుబంధ సంఘ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మెన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ వినోద్ కుమార్



**జనంసాక్షి గంగాధర:** గంగాధర సింగిల్ విండో ఛైర్మెన్ దూలం బాలగౌడ్ తల్లి దూలం ఈశ్వరమ్మ మృతి చెందగా మంగళవారం మాజీ ఎంపీ వినోద్ కుమార్ భూరుగుపల్లి లోని బాలగౌడ్ ఇంటికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరమార్శించి ఈశ్వరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్,టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెచినేని నవీన్ రావు,సాగి మహిపాల్ రావు,నాగి లింగాల దుర్గయ్య,దూలం శంకర్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబాలను పరామర్శించిన నాయకులు



ముస్తాబాద్ నవంబర్ 18 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం గూడెం గ్రామ మాజీ రైతుబంధు అధ్యక్షుడు తిరుపతి తండ్రి నిన్న మరణించగాగూడెం గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పొట్ల పల్లి కిషన్, గూడూరు మాజీ రంజన్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

సదా శివనగర్ నవంబర్ 18 (జనం సాక్షి)24, 25 తేదీల్లో జిల్లాస్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ సంబంధించి సదాశివ నగర్ మండలంలోని పద్మజి వాడి రోడ్ వద్ద గల %Spring fields High school% లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా విద్యా శాఖ అధికారి గౌరవ రాజు , జిల్లా సైన్స్ అధికారి సిద్దిరామారెడ్డి , మండల విద్యాధికారులు యోసేపు , శ్రీహరి . రాజు , మరియు కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి పాఠశాల డైరెక్టర్లు భద్రప్ప , గోపాల్ రెడ్డి, నందు రావు పాల్గొన్నారు .

